Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 40] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L.A. BILL No. 40 of 2023.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2023. Short title and commencement

(2) It shall be deemed to have come into force on and from the 26th June, 2023.

**2.** In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (herein after referred to as the Principal Act), in section 6,- Amendment of section 6. Act No. 30 of 1987.

(1) in sub-clause (ii) of clause (a), after the words "exceeds Rupees twenty five lakhs", the words "or such amount as may be fixed

by the Government from time to time as notified in the official gazette" shall be added.

(2) in sub-clause (ii) of clause (b), after the words "twenty five lakhs", the words "or such lower and higher limits of income as may be fixed by the Government from time to time as notified in the official gazette" shall be added.

Substitution of section 83.

**(3)** In the Principal Act, for section 83, the following shall be substituted, namely,-

"83.Encroachment of land, building, or any property belonging to a charitable or religious institution or endowment and the eviction of encroacher,

(1) Notwithstanding anything to the contrary contained in this Act or any other law for the time being in force, the encroachment of land, building, or any property of a charitable or religious institution or endowment is prohibited.

(2) The Executive Officer of the Charitable or Religious Institution or Endowment or the Assistant Commissioner or any authority higher in rank thereof, shall, by notice, require the encroacher to remove the encroachment as hereinafter provided.

Provided that the encroacher shall be entitled to submit reply/ explanation to such notice within one week from the date of receipt of such notice, which shall be duly considered and appropriate orders thereon shall be passed, -

(a) either withdrawing the notice issued and dropping further proceedings; or

(b) affirming the notice and duly stipulating the time within which such encroachment shall be removed.

(3) If the encroacher fails to remove the encroachment within such stipulated period, the authority who issued the notice shall remove the encroachment with police assistance, if necessary and recover the cost of removal from the encroacher.

(4) For the purposes of securing police assistance, the authority concerned shall approach the jurisdictional Superintendent of Police/ Commissioner of Police who shall thereupon provide

such police assistance as is deemed necessary for the removal of encroachment.

(5) Any act of encroachment including the attempt to encroach shall be a cognizable offence, non-bailable and triable as a warrant case, in accordance with the provisions of Code of Criminal Procedure, 1973, punishable with imprisonment for a term which shall not be less than three years but which may extend to eight years and with fine which may extend to Rupees one lakh.

Explanation: (i) For the purpose of this Chapter the expression 'encroachment means every activity by a person or group of persons, without any lawful entitlement and with a view to illegally take possession of lands, buildings or property of an endowment institution:

(a) Occupy the said lands buildings or property, without the approval of the competent authority sanctioning lease/ mortgage/ license, or continued occupation of land buildings or property after the expiry or cancellation of the lease, mortgage or licence or permission in respect thereof.

(b) enter into or create illegal tenancies or lease and licences, agreement or any illegal document of title in respect of such property.

(c) Construct un-authorised structures thereon for sale or hire or for his/her own use and includes an attempt to encroach in the manner indicated above.

(ii) The term encroacher shall be construed accordingly.

(iii) This shall be in addition to the provisions herein above contained empowering the removal of encroachment in the manner provided in this section.

(6) Any person aggrieved by the orders passed by the authority under sub section (2) above shall have a right of appeal to the Endowments Tribunal within fifteen days from the date of receipt of the said orders.

(7) During the pendency of the appeal, the Endowment Tribunal is competent to pass such interim orders in the interests of justice including any direction to the encroacher to deposit such amount, either as rentals or otherwise, as may be specified by it in consideration of the use and occupation of the properties in question.

(8) If any encroacher fails to remove the encroachment, within such stipulated period mentioned in the eviction orders already passed by Endowments Tribunal, the Executive Authority of the Institution or the Assistant Commissioner having jurisdiction over the District shall remove the encroachment with such police assistance, if necessary and recover the cost of removal from the encroacher.

Omission of Sections 84, 85 and 86.

4. In the Principal Act, sections 84, 85 and 86 shall be omitted.

Amendment of section 91.

5. In the Principal Act, in section 91,-

(1) after clause (iv), the following clause shall be inserted, namely, -

"(v) Which has been decided by the Endowment Tribunal under section 83(6) of the Act.".

(2) After clause (v) as so inserted, after the words "if such Court or the Government", the words "or Endowments Tribunal" shall be inserted.

Amendment of section 93.

6. In the Principal Act, in section 93, in sub-section (1), for the existing proviso, the following shall be substituted, namely,-

"Provided that the Government may pass exparte interim orders as per the circumstances and no final orders shall be passed prejudicial to any party unless he has had an opportunity of making his representation"

Substitution of section 94.

7. In the Principal Act, for section 94, the following shall be substituted, namely,-

"94. Review: - (1) "The Government may, at any time, either suomotu or on application from any person interested, review any order passed by it, under the provisions of this Act, if it was passed under any mistake, whether of fact or of law, or in ignorance of any material fact, and in the interests of charitable or religious institution or endowment.

(2) It shall be competent for the Government to keep the order under review in abeyance, pending disposal of the review.

Provided further that no such final order in review shall be passed without affording an opportunity to the person aggrieved or likely to be aggrieved by the said exercise of power".

**8.** (1) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2023 is hereby repealed. Repeal and savings.

Ordinance No.5 of 2023.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The monetary limits prescribed for classification of Institutions under the Section 6 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/1987),were fixed in the year 2007 through an amendment Act No.33/2007. In view of the changes in the annual income receipts by temples over a period of time, it has become necessary to enable the Government to periodically revise the lower and upper limits of the income specified in each of the classifications provided for under Section 6.

According to Section 83 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, if after the completion of the lease /license period, the tenant continues to be in possession of the land, such licensee / tenant will be treated as an encroacher. As such the Executive Authorities have to approach the Endowments Tribunal to remove such licensee / tenant from the Endowment institution lands, shops, etc.. Keeping these provision in view, Rules were framed in G.O.Ms.No.426, Revenue (Endowments) Department dt. 09.11.2015 for removal of encroachers. The Hon'ble High Court, by its judgement dt. 4.7.2018 in WP Nos. 34361, 39013 and 39151/2016 struck down the said Rule holding that such Rules to be ultra vires the Act. The High Court further held that howsoever laudable the Rule may be, it cannot get sanctity unless the Act has been amended suitably. The statutory enablement in this regard is necessitated and accordingly provisions are proposed in the present amendment to expedite removal of encroachments from the property of the religious/ charitable or endowment institutions with checks and safeguards. It is also proposed to make the encroachment of endowment institutions lands as cognizable, non-bailable and triable offence as a warrant case.

The Sections 84, 85 and 86 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act prescribes the procedure to be followed while removal of encroachments and group encroachments. In view of the comprehensive amendment by way of substitution of Section 83, there is no necessity for sections 84, 85 and 86. Accordingly, it is decided to omit the Sections 84, 85 & 86.

However, it is brought to the notice of the Government that due to omission of Section 84 vide A.P. Ordinance No.5 of 2023, dated 26.06.2023.

it is becoming difficult for execution of eviction orders already passed by Endowment Tribunal. Hence it is proposed to add a new sub-section in Section 83.

Section 93 of the Act prescribes that while considering the records and passing orders under the said Section, the Government shall not pass any order prejudicial to any party unless he has an opportunity of making his representation. While passing urgent interim orders, it is not practicable to hear the other party. Due to the existing provisions under the Act, such interim orders passed by the Government are liable to be struck down by the Courts. Accordingly, it is decided to amend the proviso of sub-section (1) of Section 93 of the Act suitably.

As per present Section 94 of the Act, the Government cannot review any order passed under any mistake, whether of fact or of law, or in ignorance of any material fact, except in case of orders passed under section 93.

In the W.P.Nos.984 of 2007 dt.11.10.2007 and 2345 of 2007 dt. 02.05.2018, the Hon'ble High Court has categorically held as follows:

> "A plain reading of section 94 of the Act shows that the order passed by the Government in exercise of the revisional powers under section 93 of the Act alone is amenable for review. The power of review provided under section 94 of the Act is not a general power empowering the Government to review any order passed under the Act but it is confined only to an order passed under section 93 of the Act on the grounds specified there under."

The experience shows that the period of 90 days is not sufficient for the Government for complete examination of the relevant files and the orders pronounced and thereby pass a considered order on review in the interest of better administration of justice. The time limit and confining the power of Government review only under section 93 of the Act have are being suitably amended, so as to provide for effective redressals within the provisions of the Act. Accordingly, it is decided to substitute the Section 94 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/ 1987) suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No. 5 of 2023) was promulgated by the Governor on the 23rd June,2023.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**KOTTU SATYANARAYANA**
DEPUTY CHIEF MINISTER
ENDOWMENTS

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**KOTTU SATYANARAYANA**
DEPUTY CHIEF MINISTER
ENDOWMENTS

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KOTTU SATYANARAYANA**
DEPUTY CHIEF MINISTER
ENDOWMENTS

**Dr. P.P.K. RAMACHARYULU,**
**Secretary General to State Legislature.**

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబర్ నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 40వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంక్షిప్తనామము మరియు ప్రారంభము.

(2) ఇది 26 జూన్, 2023వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 6వ పరిచ్ఛేదములో,- 6వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 30వ చట్టము.

(1) ఖండము (ఎ)లోని ఉప-ఖండము (ii)లో "ఇరవై ఐదు లక్షల రూపాయలకు మించి" అను పదముల తరువాత "లేదా అధికారిక గెజెటులో అధిసూచించబడినట్లు ఆయా సమయములలో ప్రభుత్వముచే నిర్ణయించబడునట్టి మొత్తము" అను పదములను చేర్చవలెను.

(2) ఖండము (బి)లోని ఉప-ఖండము (ii)లో "ఇరవై ఐదు లక్షలు" అను పదముల తరువాత "లేదా అధికారిక గెజెటులో అధిసూచించబడినట్లు ఆయా సమయములలో ప్రభుత్వముచే నిర్ణయించినట్లుగా స్వల్ప మరియు అధిక ఆదాయ పరిమితులు" అను పదములను చేర్చవలెను.

3. ప్రధాన చట్టములోని 83వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 83వ పరిచ్ఛేదమును ఉంచుట.

"83. ధార్మిక లేదా మతపరమైన సంస్థ లేదా ఎండోమెంటుకు చెందిన భూమి, భవనము లేదా ఏదేని ఆస్తి ఆక్రమణ మరియు ఆక్రమణదారుని తొలగింపు.

(1) ఈ చట్టము మరియు ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనములో అందుకు విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికీ, ధార్మిక లేదా మతపరమైన సంస్థ లేదా ఎండోమెంటుకు చెందిన భూమి, భవనము లేదా ఏదేని ఆస్తి ఆక్రమణను నిషేధించడమైనది.

(2) ధార్మిక లేదా మతపరమైన సంస్థ లేదా ఎండోమెంటు కార్యనిర్వహణాధికారి లేదా సహాయ కమీషనరు లేదా దానికి పై హోదాగల ఎవరేని ప్రాధికారి, ఇందు ఇకమీదట నిబంధించినట్లుగా ఆక్రమణను తొలగించమని నోటీసు ద్వారా ఆక్రమణదారును కోరవలెను.

అయితే, అట్టి నోటీసు అందిన తేదీ నుండి ఒక వారంలోగా అట్టి నోటీసుకు సమాధానమును/సంజాయిషీని దాఖలు చేయుటకు ఆక్రమణదారు హక్కును కలిగియుందురు. దానిని జాగ్రత్తగా పరిశీలించవలెను మరియు అందుపై తగిన ఉత్తరువులను క్రింది విధముగా జారీ చేయవలెను.

(ఎ) జారీచేసిన నోటీసును వాపసు తీసుకొని తదుపరి ప్రొసీడింగులను నిలిపివేయుచూ; లేదా

(బి) నోటీసును ధ్రువపరచుచూ మరియు అట్టి ఆక్రమణ ఎంత సమయములో తొలగించవలెనో అట్టి సమయమును విధిగా నిర్దేశిస్తూ;

(3) అట్లు నిర్దేశించిన కాలావధిలోగా ఆక్రమణదారు ఆక్రమణను తొలగించుటకు విఫలమైనయెడల, నోటీసును జారీచేసిన ప్రాధికారి అట్టి ఆక్రమణను, అవసరమైతే, పోలీసు సహాయముతో తొలగించవలెను. మరియు తొలగింపుకు అయిన వ్యయమును ఆక్రమణదారు నుండి రాబట్టవలెను.

(4) పోలీసు సహాయమును పొందు నిమిత్తము సంబంధిత ప్రాధికారి, అధికారితా పరిధిగల పోలీసు సూపరింటెండెంటును/పోలీసు కమీషనరును సంప్రదించవలెను. అందు పై అతను ఆక్రమణను తొలగించుటకు అవసరమని భావించినట్టి పోలీసు సహాయమును ఏర్పాటు చేయవలెను.

(5) నేర ప్రక్రియాస్మృతి, 1973లోని నిబంధనల ననుసరించి, ఆక్రమణకు ప్రయత్నించుటతో సహా ఏదేని ఆక్రమణ చర్య, విచారణ యోగ్య అపరాధముగాను, బెయిలు ఇవ్వదగని మరియు వారెంటు కేసుగా విచారించదగినదిగాను ఉండవలెను మరియు అది మూడు సంవత్సరముల కంటే తక్కువగా ఉండరాదు, అయితే ఎనిమిది సంవత్సరముల వరకు విస్తరించదగు కాలావధిపాటు కారావాసముతో మరియు ఒక లక్ష రూపాయలదాకా విస్తరించదగు జరిమానాతో శిక్షింపబడదగును.

విశదీకరణ: (i) ఈ అధ్యాయము నిమిత్తము 'ఆక్రమణ' అనే మాటకు అర్థము ఏమనగా, ఏదేని చట్టబద్ధమైన హక్కు లేకుండా మరియు ఎండోమెంటు సంస్థకు చెందిన భూములు, భవనములు లేదా ఆస్తిని చట్ట విరుద్ధముగా స్వాధీనము చేసుకొను ఉద్దేశముతో ఒక వ్యక్తి లేదా వ్యక్తుల గ్రూపుచే జరుపబడు ఈ క్రింది విధమైన ప్రతి ఒక కార్యకలాపము అని అర్థము:

(ఎ) కౌలు/తనఖా/లైసెన్సును మంజూరుచేయు సమర్థ ప్రాధికారి ఆమోదము లేకుండా సదరు భూములు, భవనములు లేదా ఆస్తిని ఆక్రమించుట లేదా వాటికి సంబంధించి కౌలు, తనఖా లేదా లైసెన్సు లేదా అనుమతి ముగిసిన తరువాత లేదా రద్దయిన తరువాత అట్టి భూమి, భవనములు లేదా ఆస్తి ఆధీనమును కొనసాగించుట.

(బి) అట్టి ఆస్తికి సంబంధించి చట్ట విరుద్ధమైన కౌలు లేదా లీజు మరియు లైసెన్సులు, ఒప్పందము లేదా ఏదేని చట్ట విరుద్ధమైన దస్తావేజును కుదుర్చుకొనుట లేదా సృష్టించుట.

(సి) అమ్మకమునకు లేదా అద్దెకు లేదా అతని/ఆమె సొంత వినియోగమునకు గాను వాటిపై అనధికార నిర్మాణములను నిర్మించుట మరియు పైన తెలియజేసిన రీతిలో ఆక్రమణకు చేయు ప్రయత్నము ఇందులో చేరివుండును.

(ii) ఆక్రమణదారు అను పదమును ఆ ప్రకారముగా అన్వయించుకొనవలెను.

(iii) ఇది, ఈ పరిచ్ఛేదములో నిబంధించిన రీతిలో ఆక్రమణను తొలగించుటకు అధికారమిచ్చుటను కలిగియున్న ఇందులోని పై నిబంధనలకు అదనముగా ఉండును.

(6) పై ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రాధికారిచే జారీచేయబడిన ఉత్తరువుల ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, సదరు ఉత్తరువులు అందిన తేదీ నుండి పదిహేను దినములలోగా ఎండోమెంట్ల ట్రిబ్యునల్‌కు అపీలు చేసుకొనుటకు హక్కు కలిగియుండును.

(7) అపీలు పెండింగులో ఉన్న సమయములో, వివాదములో ఉన్న ఆస్తుల వినియోగము మరియు ఆధీనమును పురస్కరించుకొని నిర్దిష్టపరచబడునట్టి మొత్తమును, అది అద్దెలుగా గాని లేదా ఇతర విధముగా గాని, డిపాజిట్ చేయుటకై ఆక్రమణదారుకు ఏదేని ఆదేశమును జారీచేయుటతో సహా న్యాయహితం కోసం అట్టి మధ్యంతర ఉత్తరువులను జారీచేయుటకు ఎండోమెంటు ట్రిబ్యునలుకు అర్హత ఉన్నది.".

(8) ఎండోమెంట్ల ట్రిబ్యునల్ ఇదివరకే జారీచేసిన తొలగింపు ఉత్తర్వులలో పేర్కొన్న నిర్ణీత కాలావధి లోపల ఎవరేని ఆక్రమణదారు, ఆక్రమణలను తొలగించుటలో విఫలమైనప్పుడు ఆ జిల్లాపై అధికారిత పరిధిని కలిగియున్న సంస్థ యొక్క కార్యనిర్వహణ ప్రాధికారి లేదా సహాయ కమీషనరు అవసరమైనట్లయితే పోలీసుల సహాయముతో ఆక్రమణను తొలగించును మరియు తొలగింపుకు అయిన వ్యయమును ఆక్రమణదారు నుండి రాబట్టవలెను.

4. ప్రధాన చట్టములోని 84, 85 మరియు 86 పరిచ్ఛేదములను వదిలివేయవలెను. 84, 85 మరియు 86 పరిచ్ఛేదములను వదిలివేయుట.

5. ప్రధాన చట్టములోని 91వ పరిచ్ఛేదములో,- 91వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఖండము (iv) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(v) ఈ చట్టములోని 83(6) పరిచ్ఛేదము క్రింద ఎండోమెంటు ట్రిబ్యునలుచే నిర్ణయించబడినట్టి.".

(2) అట్లు చొప్పించబడిన ఖండము (v) తరువాత, "అట్టి న్యాయస్థానము లేదా ప్రభుత్వము" అను పదముల తరువాత "లేదా ఎండోమెంట్ల ట్రిబ్యునల్" అను పదములను చొప్పించవలెను.

6. ప్రధాన చట్టములోని 93వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(1)లో ప్రస్తుత వినాయింపునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 93వ పరిచ్ఛేదమునకు సవరణ.

"అయితే, ప్రభుత్వము పరిస్థితుల ప్రకారము ఏకపక్ష మధ్యంతర ఉత్తరువులను జారీ చేయవచ్చును మరియు అతను విన్నపము చేసుకొనుటకు ఒక అవకాశమును అతను కలిగియుండిననే తప్ప ఎవరేని పక్షకారుకు ప్రతికూలముగా తుది ఉత్తరువులను జారీ చేయరాదు.".

94వ పరిచ్ఛేదమును ఉంచుట.

7. ప్రధాన చట్టములోని 94వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-.

"94. పునరీక్షణ:- (1) "ప్రభుత్వము ఎప్పుడయిననూ తనంతతానుగా గాని లేదా ఆసక్తిగల ఎవరేని వ్యక్తి నుండి అందిన దరఖాస్తుపై ఈ చట్టములోని నిబంధనల క్రింద అది జారీచేసిన ఏదేని ఉత్తరువును, అది వాస్తవ విషయ పొరపాటుగా అయిననూ లేదా శాసన విషయక పొరపాటుగా అయిననూ లేదా ఏదేని ముఖ్య విషయము తెలియకపోవుట కారణముగా అయిననూ మరియు ధార్మిక లేదా మతపరమైన సంస్థ లేదా ఎండోమెంటు ప్రయోజనముల దృష్ట్యా జారీచేయబడినచో దానిని పునరీక్షించవచ్చును.

(2) పునరీక్షణ పరిష్కారము అయ్యేంతవరకు, పునరీక్షణ క్రింద ఉన్న ఉత్తరువును నిలిపి ఉంచుటకు ప్రభుత్వము అర్హత కలిగివున్నది.

అంతేకాకుండా, సదరు అధికారమును వినియోగించుట వలన వ్యధితుడైన లేదా వ్యధితుడు కాదగునట్టి వ్యక్తికి ఒక అవకాశమును ఈయకుండా పునరీక్షణలో అట్టి తుది ఉత్తరువు ఏదీ జారీచేయబడరాదు.".

రద్దు మరియు మినహాయింపులు. 2023లోని 5వ అధ్యాదేశము.

8. (1) ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసినదిగాను లేదా తీసుకున్నదిగాను భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లోని 6వ పరిచ్ఛేదము క్రింద సంస్థల వర్గీకరణ కొరకు విహితపరచిన ద్రవ్య పరిమితులను 2007లోని 33వ చట్టమును సవరించుట ద్వారా 2007వ సంవత్సరములో నిర్ణయించినందుననూ, గత కొంత కాలంగా దేవాలయముల వార్షిక ఆదాయ రాబడులలో మార్పుల దృష్ట్యా, 6వ పరిచ్ఛేదము క్రింద నిబంధించిన వర్గీకరణల ప్రతియొక దానిలో నిర్దిష్టపరచిన స్వల్ప మరియు అధిక ఆదాయ పరిమితులను ఎప్పటికప్పుడు సవరించుటకై ప్రభుత్వమునకు వీలుకల్పించుట అవసరమై ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టములోని 83వ పరిచ్ఛేదము ప్రకారము, కౌలు/లైసెన్సు కాలావధి పూర్తయిన తరువాత కౌలుదారు స్వాధీనములో భూమి ఉండినచో అట్టి లైసెన్సీ/కౌలుదారు ఆక్రమణదారుగా పరిగణించబడును. ఆ కారణముగా అట్టి లైసెన్సీ/కౌలుదారును ఎండోమెంటు సంస్థ భూములు, దుకాణములు మొదలగు వాటి నుండి తొలగించుటకై కార్యనిర్వాహక ప్రాధికారులు ఎండోమెంట్ల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవలెను. ఈ నిబంధనను దృష్టిలో ఉంచుకొని ఆక్రమణదారులను తొలగించుట కొరకు 9-11-2015వ తేదీగల రెవెన్యూ (ఎండోమెంట్లు) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.426లో నియమములను రూపొందించుట జరిగినది. అట్టి నియమములు చట్టమునకు అధికారాతీతమైనవని తీర్పు చెపుతూ గౌరవ ఉన్నత న్యాయస్థానము, డబ్ల్యుపి నెంబర్లు 34361, 39013 మరియు 39151/2016లలో 4-7-2018వ తేదీన తన తీర్పు ద్వారా సదరు నియమములను కొట్టివేసింది. అంతేకాకుండా, చట్టము తగిన విధముగా సవరించబడిననే తప్ప, సదరు నియమము అది ఎంత శ్లాఘనీయమైనప్పటికీ, మాన్యతను కలిగియుండదని ఉన్నత న్యాయస్థానము తీర్పునిచ్చింది. ఈ విషయంలో శాసనపూర్వకమైన అధికారమును కల్పించుట అవసరమై ఉన్నందున మరియు అదుపులు, రక్షణలతో మతపరమైన/ధార్మిక లేదా ఎండోమెంటు సంస్థలకు చెందిన ఆస్తి నుండి ఆక్రమణల తొలగింపును వేగవంతం చేయుటకు ప్రస్తుత సవరణలో తదనుగుణముగా నిబంధనలను ప్రతిపాదించినందునను, ఎండోమెంటు సంస్థల భూముల ఆక్రమణను విచారణయోగ్యమైన, బెయిలు ఇవ్వదగని మరియు వారెంటు కేసుగా విచారించదగినదిగా చేయుటకు కూడా ప్రతిపాదించడమైనది.

ఆక్రమణలను, గ్రూపు ఆక్రమణలను తొలగించేటపుడు అనుసరించవలసిన కార్యవిధానమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టములోని 84, 85 మరియు 86 పరిచ్ఛేదములు విహితం చేస్తున్నవి. 83వ పరిచ్ఛేదమును చేర్చుట ద్వారా సమగ్రమైన సవరణ దృష్ట్యాను, 84, 85 మరియు 86 పరిచ్ఛేదముల అవసరం లేగు తదనుసారముగా 84, 85 మరియు 86 పరిచ్ఛేదములను వదిలివేయవలెనని నిర్ణయించడమైనది.

అయితే, 26-06-2023వ తేదీగల 2023లోని, ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము నెంబరు 5 ద్వారా 84వ పరిచ్ఛేదమును వదిలివేసిన కారణముగా ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఇదివరకే జారీచేసిన తొలగింపు ఉత్తరువులను అమలుజరపడం కష్టసాధ్యమౌతుందని ప్రభుత్వము దృష్టికి తీసుకురావడమైనది. అందువలన 83వ పరిచ్ఛేదములో ఒక కొత్త ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెనని ప్రతిపాదించడమైనది.

సదరు పరిచ్ఛేదము క్రింద రికార్డులను పర్యాలోచించి మరియు ఉత్తరువులను జారీచేయు సమయములో ప్రభుత్వము, ఎవరేని కక్షిదారు విన్నవించుకొనుటకు ఒక అవకాశమును అతను కలిగియుండిననే తప్ప అతనికి విరుద్ధముగా ఎట్టి ఉత్తరువు జారీచేయరాదని చట్టములోని 93వ పరిచ్ఛేదము విహితం చేస్తున్నది. అత్యవసర మధ్యంతర ఉత్తర్వులను జారీచేయునపుడు ఇతర కక్షిదారులను ఆకర్షించుటకు ఆచరణ సాధ్యంకాదు. ఈ చట్టము క్రింద ప్రస్తుత నిబంధనల కారణముగా, ప్రభుత్వము జారీచేయు అట్టి మధ్యంతర ఉత్తరువులు న్యాయస్థానములచే కొట్టివేయబడదగినవై ఉన్నవి. ఆ ప్రకారముగా, 93వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)ని తగిన విధముగా సవరించుటకు నిర్ణయించడమైనది.

ఈ చట్టములోని ప్రస్తుతమున్న 94వ పరిచ్ఛేదము ప్రకారము, 93వ పరిచ్ఛేదము క్రింద జారీచేసిన ఉత్తరువుల విషయములో తప్పు వాస్తవ విషయ పొరపాటుగా అయిననూ లేక శాసన విషయక పొరపాటుగా అయిననూ లేదా ముఖ్య విషయములు తెలియకపోవుట కారణముగా అయిననూ జారీచేసిన ఏదేని ఉత్తరువును ప్రభుత్వము సమీక్షించరాదు.

గౌరవ ఉన్నత న్యాయస్థానము 11-10-2007వ తేదీన డబ్ల్యుపి నెంబర్లు 984/2007లోను మరియు 2-5-2018వ తేదీన 2345/2007లోను ఈ క్రింది విధముగా స్పష్టమైన తీర్పు ఇచ్చినది.

"చట్టంలోని 93వ పరిచ్ఛేదము క్రింద పునఃపరిశీలన అధికారములను పురస్కరించుకొని ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువు మాత్రమే పునరీక్షణకు అనుకూలమైనదని, చట్టములోని 94వ పరిచ్ఛేదమును స్పష్టంగా చదివిన మీదట తెలుస్తుంది. చట్టములోని 94వ పరిచ్ఛేదము క్రింద కల్పించిన పునరీక్షణ అధికారము, చట్టము క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువు, పునరీక్షణకై ప్రభుత్వమునకు అధికారమిచ్చునట్టి సాధారణ అధికారము కాదనీ అయితే 93వ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచిన కారణములపై జారీచేసిన ఉత్తరువునకు మాత్రమే అది పరిమితమైనది.".

సంబంధిత దస్త్రాలను మరియు ప్రకటించిన ఉత్తరువులను పూర్తిగా పరిశీలించుటకు మరియు తద్వారా మెరుగైన న్యాయపాలన హితం దృష్ట్యా పునరీక్షణపై పర్యాలోచించిన ఉత్తరువును జారీచేయుట కొరకు ప్రభుత్వమునకు 90 దినముల కాలావధి సరిపోదని అనుభవము తెలియజేస్తున్నది. ఈ చట్టములోని నిబంధనల లోపల ఉపయుక్తమైన నివారణలను ఏర్పాటు చేయుటకు గాను ఈ చట్టములోని 93వ పరిచ్ఛేదము క్రింద మాత్రమే సమయ పరిమితిని మరియు ప్రభుత్వ పునరీక్షణాధికారమును పరిమితించుటకు తగిన విధముగా సవరించుట జరుగుచున్నది. ఆ ప్రకారముగా, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లో 94వ పరిచ్ఛేదమును ఉంచుటకు నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 5వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 23 జూన్, 2023వ తేదీన జారీచేశారు.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

కొట్టు సత్యనారాయణ
ఉప ముఖ్యమంత్రి
దేవదాయ ధర్మదాయ శాఖ.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

కొట్టు సత్యనారాయణ
ఉప ముఖ్యమంత్రి
దేవదాయ ధర్మదాయ శాఖ.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కొట్టు సత్యనారాయణ
ఉప ముఖ్యమంత్రి
దేవదాయ ధర్మదాయ శాఖ.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.